సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
ఆదివారం 17, డిసెంబర్ 2023 పేజీలు - 8

### అక్రమంగా భూ రిజిస్ట్రేషన్...

# విచారణకు హాజరు కాని జర్నలిస్టులు



నల్లగొండ జిల్లా బ్యూరో

అక్రమంగా భూ రిజిస్ట్రేషన్ చేసుకున్న పదకొండు మంది జర్నలిస్టులు శనివారం జాయింట్ కలెక్టర్ కోర్టులో విచారణకు హాజరు కావాలని ఆదేశించి నప్పటికి వారు విచారణకు హాజరు కాలేదని సమాచారం. జాయింట్ కలెక్టర్ తన చాంబర్ లో మండల రెవిన్యూ అధికారి మున్సిపల్ కమీషనర్‌ను ఇంటి నెంబర్ల కేటాయింపుపై వివరణ కోరారు. ఆ విచారణలో ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ అక్రమమని తహసిల్దార్, ఇంటినెంబర్లు కూడా తాము కేటాయించలేదని మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు జేసీకి వివరించారు. ఇదే విషయంపై నివేదిక తయారు చేసి సాయంత్రం వరకు తనకు అందజేయాలని తహసిల్దార్, కమీషనర్‌ను ఆదేశించారు. నివేదిక అనంతరం అక్రమ రిజిస్ట్రేన్లు అయితే వెంటనే రద్దు చేస్తామని విచారణలో హౌసింగ్ సొసైటీ, జర్నలిస్టు సంఘాల నాయకులకు తెలిపారు. నల్లగొండ పట్టణంలో ఏండ్ల తరబడి సొంత గృహాలు లేక ఇబ్బంది పడుతున్న పేద జర్నలిస్టులందరికీ జిల్లా కలెక్టర్ న్యాయం చేస్తారని జర్నలిస్టులు ఎదురు చేస్తున్నారు.విచారణ అనంతరం వెలువడే తీర్పుకోసం పలువురు జర్నలిస్టులు కలెక్టరేట్ ఎదుట ఎదురు చేసారు.

# దళితున్ని సభాపతిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞత అభినందనలు

వివరాలు 8లో

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పుణ్య క్షేత్రంలో శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 26,79,106.



# మున్సిపల్ చైర్మన్ కుర్చీ కోసం కుమ్ములాట... !

### త్వరలోనే చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం... ?
### చైర్మన్ 'గిరి' పై అబ్బగోని, బుర్రిల చూపు
### బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు
### నల్లగొండ మున్సిపాలిటీలో 48 మంది కౌన్సిలర్లు



నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ మున్సిపల్ కుర్చీ కోసం కుమ్ములాట జరుగుతోంది. బిఆర్ఎస్ చైర్మన్‌గా మందడి సైదిరెడ్డి కొనసాగుతుండగా బిఆర్ఎస్ పార్టీ నుండి కొందరు కౌన్సిలర్లు అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా కొనసాగేందుకు సరిపోను కోరం ఉండడంతో శనివారం నాడు లోకల్ బాడీ అడిషనల్ కలెక్టరుకు మున్సిపల్ చైర్మన్ పై కాంగ్రెస్ కౌన్సిలర్ల అవిశ్వాస తీర్మానం పెట్టాలని కోరారు. మెజార్టీ తమకే ఉందని వెంటనే అవిశ్వాస తీర్మానం పెట్టాలని పలువురు కౌన్సిలర్లు సంతకాలు చేసి ఆ తీర్మానం కాపీని అడిషనల్ కలెక్టరుకు కాంగ్రెస్ కోర్ లీడర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌లు అందజేశారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగి పది రోజులు గడవకముందే కౌన్సిలర్లలో గ్రూపులు ఏర్పడ్డాయి. ఎన్నికల ముందు తొమ్మిది మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పాలనలో కొంత మంది కౌన్సిలర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ అప్పటి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి నోటి దురుసు కారణంగా నాగార్జున సాగర్‌లో సమావేశమయ్యారు. అప్పుడే అవిశ్వాసానికి సిద్ధంకాగా ఎమ్మెల్యే కౌన్సిలర్లను బుజ్జగించి ఎన్నో హామీలు ఇవ్వడంతో చైర్మన్ సైదిరెడ్డిని కొనసాగించారు. కానీ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు తుంగలో తొక్కడంతో తొమ్మిది మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరారు.దీంతో ఆ పార్టీకి సరిపోను మద్దతు ఉన్నందున అవిశ్వాసానికి తెర లేపారు. నల్లగొండ మున్సిపాలిటీలో 48 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో బిఆర్ఎస్ 20 కాంగ్రెస్ 20, బిజెపి 6, ఎంఐఎం 1, ఇండిపెండెంట్ 1, ఒకరు ఎక్స్ అఫిషియా సభ్యులుగా ఉండి బిఆర్ఎస్ చైర్మన్ మందడి సైదిరెడ్డికి పీటం కట్టబెట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల పరిణామాల దృశ్య కాంగ్రెస్ గెలుపొందడంతో పాటు నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి కావడంతో పలువురు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరడంతో కాంగ్రెస్‌కు 26 మంది కౌన్సిలర్ల బలం కనిపిస్తుంది. అందుకే చైర్మన్ సైదిరెడ్డి పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఏకగ్రీవ తీర్మానం చేశారు. తమకే పూర్తి మెజార్టీ ఉందని బిఆర్ఎస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని లోకల్ బాడీ అడిషనల్ కలెక్టరుకు లేఖ ఇచ్చి కోరినట్లు సమాచారం. ఇదే తరహాలో మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, చండూర్, హుజూర్‌నగర్ మున్సిపాలిటీలలో ఆ చైర్మన్ల పై కూడా అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కౌన్సిల్ సభ్యులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

### మంత్రి ఉత్తమ్ సమక్షంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః కారు దిగి హస్తం బాట పట్టిన హుజూర్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపాటిలీ బిఆర్ఎస్ కౌన్సిలర్లు, శనివారం మున్సిపల్ చైర్మన్ గెల్లిఅర్చన రవి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ- పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ 2 వ వార్డు కౌన్సిలర్ జక్కుల శంభయ్య, 4వ వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, మున్సిపల్ కౌన్సిలర్లు అమరపోయిన సతీష్, మాజీ గ్రంథాలయ చైర్మన్, పిన్నాని సంపత్, గంజి శివ, తదితరులు పాల్గొన్నారు.



# కుంభం అనిల్ కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెల్పిన నవభారత్ యూత్ అసోసియేషన్

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః భువనగిరి ఎమ్మెల్యేగా కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పదవి భాధ్యతలు తీసుకున్న వెంటనే భువనగిరికి మల్టీపర్పస్ స్పోర్ట్స్ స్టేడియంకు 10 ఎకరాల భూమిని కేటాయించినందుకు నవబారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలసి శూభాకాంక్షలు తెల్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు సరగడ కరుణ్, కొత్త రాజశేఖర్ రెడ్డి, అగ్రి అవినాష్, వినయ్, హరీష్, నరహరి, విశాల్ పాల్గొన్నారు.



### బిసివై పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రం యాదవ్ నిర్వహించే

# రైతు భేరి సభను నిర్వీర్యం చేయడం సిగ్గుమాలిన చర్య



చండూర్, మేజర్‌న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో పుంగనూరులో నిర్వహించే "రైతు భేరి" సభను నిర్వీర్యం చేయటం కోసం బిసివై పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్రం యాదవ్ బలవంతంగా పోలీస్ బలగాలతో గృహ నిర్బంధం చేయటాన్ని బిసివై పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరుపున మునగోడు నియోజకవర్గం ఇంచార్జి అచ్చన శ్రీనివాసులు తీవ్రంగా ఖండించడం జరిగింది. మా పార్టీ అధ్యక్షులు కుటుంబ సభ్యులను గుడికి పూజకు వెళ్లకుండా నిరాకరించడం, పిల్లలను స్కూల్ నుండి ఇంటికి రాకుండా ఆపడం, ఇంటికి మంచి నీళ్లు రాకుండా ఆపడం, మహిళా సోద రీమణులను అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్‌లో నిర్బందించటం వంటి చర్యలు చూస్తుంటే, అక్కడ పాలక వర్గం యొక్క పిరికి పంద చర్యగా అభివర్ణించక తప్పదు. అక్కడ నడుస్తుంది ప్రజాస్వామిక పరిపాలనో.... పాశవిక పాలనో.... ఈ సంఘటనను బట్టి అర్ధం చేసుకోవచ్చు. ఇట్టి చర్యలపై ప్రజా స్వామిక వాదులందరు హాస్యాస్పదంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇటువంటి నిరంకుశ పాలకులు ప్రజా క్షేత్రంలో కాల గర్భంలో కలిసిన వాళ్ళను చరిత్రలో మనం చూసిన దాకలాలు ఎన్నో ఉన్నాయి. పదవులు ఎవరికీ శాశ్వతం కాదు, ప్రతి ఒక్కరికి ఒక అవకాశం వస్తుంది. ప్రజలు మీకు త్వరలో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని గుర్తుంచుకోండి. "ఓట్లు మావి".... సీట్లు మీవి"..... అనే రోజులు పోయి "ఓట్లు మావే".... సీట్లు మావే"... అనే రోజులు వచ్చాయి అన్న సంగతి అచ్చన శ్రీనివాసులు గుర్తు చేస్తూ ఆంధ్ర పాలక వర్గాలకు హెచ్చరించారు.

# తల్లిదండ్రులు సమావేశానికి హాజరు కావాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ః ప్రతి నెల జరిగే తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని, తమ పిల్లల ప్రగతిని తెలుసుకోవాలని యాదాద్రి జిల్లా సంఘటిత విద్య సమన్వయ కర్త పెసరు లింగారెడ్డి అన్నారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ప్రత్యేక పర్యవేక్షణలో భాగంగా ఆయన తుర్కపల్లి మండలంలోని వివిధ పాఠశాలలను పర్యవేక్షణలో భాగంగా ఆయన తుర్కపల్లి మండలంలోని వివిధ పాఠశాలలను పరిశీలించారు. తొలిమెట్టు, ఉన్నతి అనే ప్రత్యేక విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులను కోరారు. విద్యార్థుల ప్రగతిని క్రమం తప్పకుండా మదింపు చేసి, ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. మండలంలోని మాధాపురం జి.ప.ఉన్నత పాఠశాల, మల్కాపురం ప్రాథమిక పాఠశాల, వీరారెడ్డిపల్లి లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు మండల నోడల్ అధికారి వి.మాలతి, ఉపాధ్యాయులు మక్సూద్ అలీ, సురేష్, సుజాత, శ్రీనివాస్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కొలేక దాడులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో రాజకీయంగా ఎదుర్కొలేక కాంగ్రెస్ నాయకుడు బత్తుల కృష్ణ గౌడ్ బైక్ అర్థరాత్రి పెట్రోల్ పోసి తగులబెట్టడం దుర్మార్గంమైన చర్య అని, కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజీరెడ్డి అన్నారు. బైక్ తగలబెట్టిన దుండగులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, గంగుల వెంకట్ రాజీ రెడ్డి కోరారు. అనంతరం బత్తుల కృష్ణను పరామర్శించారు. ఆయన వెంట, మండల సర్పంచ్ ఫోరమ్ ల అధ్యక్షుడు గుత్తా నర్సింహరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకారపు మధుబాబు, కాంగ్రెస్ నాయకులు గోదాసు పృథ్వీరాజ్, సాల్వేరు లింగం,విజయ్ భాస్కర్,నోముల ప్రవీణ్ కుమార్, బట్టే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బైకని స్వామి కుతురు వివాహం స్థానిక జెపి గార్డెన్ లో శనివారం జరిగింది. ఈ వివాహ వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, బత్తుల కృష్ణయ్య గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుత్తా నర్సింహరెడ్డి, సర్పంచులు కడమంచి సంధ్య స్వామి,చిల్లెర కైలాసం, ఎంపిటిసి సభ్యురాలు మాడూరు జ్యోతి రామచంద్రరావు, నాయకులు మేకల మల్లేశం, మేడి మల్లయ్య, నాగులంచ నరేశ్, నాంపల్లి నర్సింహ్మా, మహేశ్, లింగస్వామి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ గ్రీవెన్స్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే కన్స్యూమర్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని, సీజిఆర్‌ఎఫ్ చైర్‌పర్సన్ పి.నాగేశ్వర్ తెలిపారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం సీజీ ఆర్‌ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసాల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. వాటిని డిపార్ట్మెంట్ నియమ నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీజిఆర్‌ఎఫ్ ఇండిపెండెంట్ మెంబెర్స్ కే.వెంకట నరేశ్, ఆర్.రాజేశ్వరీ, డిఈ బి.విజయభాస్కర్ రెడ్డి, ఏడిఈ.సీహెచ్.నరేష్ కుమార్ రెడ్డి, ఏఈలు జే.నర్సింహ, వి.మచ్చెందేర్, ఏఓ పి.శ్రీనివాస్, సబ్ఇంజనీర్స్ జి.సత్యపాల్ రెడ్డి, బి.మత్స్యగిరి గౌడ్, లైన్ ఇన్స్పెక్టర్ జి.సోమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### కుక్కడాల వినీత్ కన్నె స్వామి ఆధ్వర్యంలో

# శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర్ నగర్ ఉరే యాదయ్య గార్డెన్‌లో కన్నె స్వామి కుక్కడాల వినీత్ అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ,అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అభిషేక అనంతరం పదినెట్టాంబటికి పూజలు నిర్వహించారు. గురు స్వామి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయి మణికంఠ భజన బృందం పాటలు పలువురిని అలరించాయి. ఈ పూజా కార్యక్రమంలో వైద్యుల ప్రవీణ్ శర్మ గురు స్వామి, వినీత్ కన్నెస్వామి మరియు వారి కుటుంబ సభ్యులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వాములు కోటయ్య గదస్వామి, నాగయ్య గంట స్వామి, మణిదీప్ కత్తి స్వామి, శంకరాచారి కన్నె స్వామి తదితరులు ఉన్నారు. వచ్చిన స్వాములకు తీర్థ ప్రసాదలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప నామ శరణు ఘోషతో మాల్ మార్కెట్ మారి మ్రోగిపోయింది.

# భువనగిరి తహసీల్దార్ కార్యలయంలో ధరఖాస్తులు కన్పించడం లేదూ ?

### – కొడారి



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని తహసీల్దార్ కార్యలయంలో ప్రజలు తమ కుల, ఆదాయం సర్టిఫికెట్ల కోసం ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తు ఫారంలు కన్పించడం లేదని, అందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం తహసీల్దార్ కార్యలయం దగ్గర సామాజిక కార్యకర్తలు పోచం సోమయ్య, చింతా బాలయ్యతో కలసి మాటలాడుతు ప్రజలు, విద్యార్థులు తమ కుల, ఆదాయ దృవికరణ పత్రాల కోసం ధరఖాస్తు చేసుకోగ ,నేడు అవి కన్పించడంలేదని అధికారులు, సిబ్బంది తెల్పడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని అన్నారు.అధికారుల నిర్లక్షధోరణిని క్షమించరాదని అన్నారు.ఈ సందర్భంగా డిప్యూటి తహసిల్దార్ మంజులను వివరణ అడగగా వారు సరైన సమాదానం ఇవ్వడంలేదని,పోయిన వాటికి మరల ధరఖాస్తు చేసుకోవచ్చునని అంటున్నారని తెల్పారు.ఈ సందర్భంగా మరల ఇలాంటివి జరగకుండ తహసిల్దార్,జిల్లా కలెక్టర్‌లను కోరారు.

# ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టెలివిజన్ బహూకరణ

నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్ః సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండలం, పెంచికల్ దిన్నె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు హైదరాబాద్లో స్థిరపడిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి తక్కిలపాటి రవీంద్రనాథ్ ఠాగూర్ తన భార్య అయిన తక్కిలపాటి ప్రమీలారాణి జ్ఞాపకార్థం 30 వేల ఖరీదు చేసే స్మార్ట్ టీవీని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ అనిల్ కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎల్. శ్రీనివాసరావు, అరబండి రామచంద్రయ్య కనకదుర్గ ట్రస్ట్ చైర్మన్ వల్లంశట్ల లచ్చయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ వల్లంశట్ల నరసింహారావు, గ్రామ పెద్దలు సుంకర శ్రీరామ్మూర్తి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## మునుగోడు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు

### ఎక్సైజ్ ఎస్ఐ, పోలీసు సిబ్బందితో కలిసి బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించిన మునుగోడు ఎస్ఐ



మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని మునుగోడు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం ఎక్సైజ్ ఎస్ఐ పోలీసు సిబ్బందితో కలిసి మండలంలోని కొరటికల్, గూడాపూర్, ఇతర గ్రామాలలో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినారు. ఏ గ్రామంలో కూడా ఎలాంటి మద్యం దొరకలేదనీ తెలిపారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమించి అక్రమ మద్యం విక్రయిస్తే, వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ, ఎక్సైజ్ ఎస్ఐ అఖిల్‌లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కొల్లు వెంకనర్సు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

## నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : కొల్లు వెంక నర్సు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాచినపల్లి గ్రామానికి చెందిన కొల్లు వెంకనర్సు మృతిచెందగా వారి మృతదేహం పై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరిపెల్లి వీరన్న, ఇరుగు కిరణ్, బంటు బద్రి, కొరివి గంగయ్య, వీరబోయిన వెంకన్న, బోర లింగయ్య, రామచంద్రు, కొల్లు గంగయ్య, బొల్క సైదులు యాదవ్ పాల్గొన్నారు.

# గంజాయి కలిగివున్న వ్యక్తిపై కేసు నమోదు

## సీఐ బ్రహ్మ మురారి

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కదారి గణేష్ శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆవరణలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు సమాచారం మేరకు పట్టుకొని విచారణ జరిపించగా సుమారు 250 గ్రాముల గంజాయి ప్యాకెట్లు కలిగి ఉన్నాడు. దీనితో పోలీసులు రాత్రి విచారణ చేపట్టగా హైదరాబాదులోని దూల్‌పేటకు వెళ్లి అప్పుడప్పుడు గంజాయి ప్యాకెట్లు తెచ్చుకొని తాగుతున్నట్లు తెలిపాడు. దీనితో ఎస్ఐ ప్రవీణ్ కుమార్ విచారణ జరిపి సీఐ బ్రహ్మ మురారి ఆధ్వర్యంలో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి అమ్మిన, తాగిన చట్టరీత్యా నేరమని కేసు నమోదు చేసుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

# ఆవు దూడను తిన్న పులి

## భయాందోళనలో గ్రామ ప్రజలు

## హైనా జంతువుగా గుర్తించిన ఫారెస్ట్ అధికారులు







నూతనకల్, మేజర్‌న్యూస్ : తల్లి ఆవు చనుపాల పొడుగు దగ్గర ఉండి పాలు తాగాల్సిన ఆవు దూడ తెల్లవారేసరికి చనిపోయి అవయవాలను గుర్తు తెలియని జంతువు తిని పడి ఉండడంతో పులి వచ్చి ఆవు దూడను తినేసిందని అనుమానంతో ప్రజలు భయాందోళనలకు గురైన సంఘటన మండల పరిధిలోని పెదనెమిల ఆవాస గ్రామము నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన కొత్త తండాలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వాంకుడోత్ బీల్యా తన వ్యవసాయ బావి వద్ద పశువుల పాకలో తనకు గల ఆవులను, గేదెలను ప్రతి నిత్యం అక్కడే కట్టేసి ఉంచేవాడని, ఇటీవలే ఆవు దూడలకు జన్మనిచ్చిందని రోజువారిగా పాలు పితకడానికి శనివారం ఉదయాన వెళ్లి చూడగానే ఆవు దూడ మృతి చెంది ఉండడంతో లబోదిబోమని ఏదో జంతువు తిని ఉండవచ్చు అని భావించి ఆవు దూడ దేహాన్ని పూడ్చి వేసినట్లు తెలిపారు. కాగా వీళ్ళ పక్కనే వ్యవసాయ భూమిలో పెసర పంట వేసి నీళ్లు పెట్టి ఉండడంతో ఆవు దూడను తినడానికి వచ్చిన జంతువు కాళ్ల వేలిము ద్రలు ఉండడంతో అది పులియేనని భావించిన ప్రజలు భయభ్రాంతులకులోనై వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించినట్లు వారు తెలిపారు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించిన అనంతరం ఫారెస్ట్ ఆఫీసర్లకు సమాచారాన్ని అందించగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్లు, బీట్ ఆఫీసర్ బి.మురళిలు సంఘటన స్థలానికి చేరుకొని ప్లగ్ మార్క్స్, వేలిముద్రలను పరిశీలించి అవి హైనా అనే తోడేలు జాతికి చెందిన జంతువుగా గుర్తించినట్లు వారు తెలిపారు. ఆ జంతువు ద్వారా మనుషులకు ఎలాంటి హాని కలగదని, అవి రాత్రి పూట మాత్రమే చిన్న చిన్న దూడలపై జంతువుల పై దాడి చేస్తూ ఉంటాయని ప్రజలు ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. దాంతో ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నట్లు వారు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





మోత్కూర్, మేజర్‌న్యూస్: చేనేత కార్మికుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ డైరెక్టర్ జనరల్ గోలి స్వరూప అన్నారు. శనివారం మోత్కూర్ చేనేత సహకార సంఘం ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ చిన్న, చేతి వృత్తుల వారి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టినట్లు వివరించారు. చేనేత రంగం పట్ల ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉన్నదని అన్నారు. చీరలే కాకుండా, డ్రెస్ మెటీరియల్ , మెన్స్ వేర్ తదితర ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆమె వెంట చేనేత నాయకలు కార్మికులు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికునిగా మారిన కౌన్సిలర్ పంగరెక్క స్వామి

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్:నిత్యం ప్రజాసేవయే పరామార్ధగా జీవిస్తున్న తన వార్డులో ఏ చిన్న సమస్య ఏర్పాడిన తానే ముందుంటు,అట్టి సమస్య పరిష్కారం అయ్యే వరకు ముందుకు సాగుతున్న కౌన్సిలర్ పంగరెక్క స్వామి.వివరాలలోకి పోతే భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 8వ వార్డులో పెద్ద మోరి వద్ద మురికితో కూడిన మట్టి జామ్ అమితే వెంటనే రంగంలోకి దిగి తానే పారిశుద్ధ్య కార్మికుడిలాగున పారిశుద్ధ్య కార్మికులతో కలసి పనులను నిర్వహించారు.ఆ సందర్భంగా కౌన్సిలర్ పంగరెక్క స్వామి మాటలాడుతు తన వార్డులోని ఏ సమస్య అయిన ఏర్పాడితే అట్టి



సమస్య తీరే వరకు విశ్రమించనని తెల్పారు. ప్రజల సంతోషమే తన సంతోషం అని తెల్పారు.ఈ కార్యక్రమములో కో-అప్షన్ సభ్యులు ఇట్టబోయిన సబిత గోపాల్,వార్డు ప్రజలు,మున్సిపాల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## చైర్మన్ చందమల్ల జయబాబు

# అవిశ్వాస తీర్మాన ప్రతిని కలెక్టర్‌కు అందచేశారు



నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ పై అవిశ్వాస తీర్మాన ప్రతిని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ని కలిసి అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అట్టి అవిశ్వాస ప్రతిని పరిశీలన చేసి తదుపరి సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కి పంపిస్తూ కౌన్సిలర్ల సంతకాలు పరిశీలన అనంతరం మున్సిపల్ చట్టంలోని నిబంధనల మేరకు తదుపరి చర్యలకై హుజూర్‌నగర్ నియోజక రెవెన్యూ డివిజనల్ అధికారి కి పంపించారు. తీర్మాన ప్రతిని కౌన్సిలర్లు కె. వెంకట్ రెడ్డి, బి. జితేందర్ రెడ్డి, బి. ప్రకాష్, ఆర్. నాగయ్య, వి.నాగమణి. ఎస్. సుగుణ, ఏ. సరిత, కె.సరిత, కె. సులోచన, బి. లలిత అందచేసిన వారిలో ఉన్నారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ : యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు.

సూర్య



# ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించాలి



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : ఆదర్శ రైతుల వ్యవస్థను పునరుద్ధరించాలని రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు అన్నెం పాపిరెడ్డి, సైదులు ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కార్యాలయంలో వినతి పత్రం అందజేసినట్లు వివరించారు.

# జనఆరోగ్య సమితి సమావేశంలో పాల్గోన్న నకిరేకల్ యంపీపీ



నకిరేకల్, మేజర్‌న్యూస్ ః నకిరేకల్ మండలంలోని ఓగోడ్‌గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి శనివారం నకిరేకల్ యంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు అద్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల పరిదిలోని అన్ని గ్రామాలలో వైద్యసేవలు మరియు అధికారులు, సిబ్బంది పనితీరుపైన సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఒ రమేష్, మెడికల్ ఆఫీసర్ యోగశ్రీ, హెచ్ఈఓ రవి, నర్సింహ చారి, సర్పంచ్ విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునిత ఆరోగ్య సిబ్బంది పాల్గోన్నారు.

# ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ముంగి ధనుంజయ

మునుగోడు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతాపార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన ముంగి ధనుంజయ నియమితులయ్యారు. శనివారం హైదరాబాద్‌లో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆలే భాస్కర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ముంగి ధనుంజయకు నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా ముంగి ధనుంజయకు మాట్లాడుతూ ఓబీసీ మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్‌లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

## - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ - ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌ను వచ్చే నెల జనవరిలో నిర్వహిస్తున్న సందర్భంగా హైదరాబాదులో తార్నాక కేంద్రంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలోనే ప్రాథమికోన్నత విద్యను అభ్యసించి ఈ సంస్థ డైరెక్టర్ స్థాయికి ఎదిగానని, ఆయన ఆనంద వ్యక్తం చేశారు. విద్యార్థులలో శాస్త్రీయ వైఖరిని పెంపొందించడానికి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని, ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు ఇన్నోవేషన్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. నీటి వృధా నిర్వహణ, పంట పురుగుల నివారణ పద్ధతులు, మెగ్నీషియం బ్యాటరీ, పేపర్ హోల్డింగ్ మైక్రోస్కోప్లను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో మండల కేంద్రంలోని ఆయా పాఠశాలల నుండి సుమారుగా 200 పైగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శనలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సీనియర్ శాస్త్రవేత్తలు వత్సల రాణి, వెంకట మోహన్, డాక్టర్ కే.రాజేందర్ రెడ్డి, మండల విద్యాధికారి వి.శ్రీధర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ భరత్ కుమార్, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శేషాచారి, సుదర్శన్ రెడ్డి, జరేనా బేగం, విజయ, రాణి, సైదులు రెడ్డి, సేవసాదు, మండల నోడల్ ఆఫీసర్ జ్యోతితదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ఆలయంలో ధూపం దీపం కరువు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నల్గొండ రోడ్డు పాత ఊరిలో ఉన్నటువంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో గత మూడు నెలల నుండి ధూప దీప నైవేద్యం పెట్టడం లేదంటూ కాలనీకి చెందిన కొంతమంది యువకులు గుడి ముందు నిరసన వ్యక్తం చేశారు. గుళ్లో దీపాలు పెట్టకపోతే

## కాలనీ యువకుల నిరసన

కాలనీకి అరిష్టమం జరుగుతుందని అన్నారు. గుడిలో ధూప దీప నైవేద్యానికి దేవదాయ శాఖ నుండి ప్రతినెల ఆలయమునకు10 వేల రూపాయలు ఇస్తున్నప్పటికీ గుడి పూజారి దాదాపు మూడు నెలల నుండి దీపారాధన చేయడం లేదని కాలనీకి చెందిన కొంతమంది యువకులు ఆలయం ముందు నిరసన తెలుపుతూ ఆవేదన వ్యక్తం చేశారు. గుడిని ఎవరు పట్టించుకోకపోవడం వల్లనే గుడిలో ఉన్నటువంటి కొన్ని సంవత్సరాల క్రితం ఉన్న వేపచెట్టు కూడా పూర్తిగా ఎండిపోయిందని తెలిపారు. రోజు దీపారాధన చేయకపోతే కాలనీకి మంచిది కాదని ఏదైనా కీడు జరుగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవస్థాన చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కమిటీ సభ్యులు పూజారిపై చర్యలు తీసుకొని వేరే పూజారిని నియమించి ధూప దీపాలు జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. నిరసన తెలిపిన వారిలో ఇమ్మడి రమేష్ గౌడ్, బోడకృష్ణ, నరేందర్, శ్రీను, శ్రీకాంత్, శివ, బన్నీ, కార్తీక్ శరత్ అనిల్ సన్నీ అభి తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ అకాడమీ కన్‌స్ట్రక్షన్

# మహిళా కుట్టు మిషిన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

## కడమంచి సంధ్య స్వామి, సర్పంచ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని పల్లివాడ గ్రామంలో ఈ రోజు ఎన్ ఏసి ఆధ్వర్యంలో 19 నుండి 35 సంవత్సరాలు ఉన్న మహిళలకు వారి యొక్క జీవన ఉపాధి కోసం మరియు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా90 రోజులపాటు ఉచిత కుట్టు మిషను శిక్షణలో భాగంగా, శనివారం గ్రామ సర్పంచ్ కడమంచి సంధ్యా స్వామి మహిళలకు, టిషర్స్, టైలర్‌కు సంబంధించిన వివిధ వస్తువులతో పాటు స్టేషనరీలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే ఈఉచిత శిక్షణలో నమోదు చేసుకున్న సర్టిఫికెట్ పొందిన వారు తమ ఉపాధిమెరుగుపరుచుకోవాలని, సర్పంచ్ కడమంచి సంధ్య స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వేంకటేశం, గ్రామ పెద్దలు దండిగా అంజయ్య, వార్డు సభ్యులు ఉమారాణి, ఎన్.ఏసి, సిజీఎస్ డెమో ఏనుగు నవ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్‌బెడ్ రూములను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలి

## – బట్టుపల్లి అనురాధ




భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃభువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూములను త్వరగా పూర్తి చేసి,లబ్దిదారులకు అందజేయాలని సిపిఎం రాష్ట్ర కమీటి సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా పట్టణ ఆఫీసులో పట్టణ సెక్రటరీ గంధమల్ల మాతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిదిగా అనురాధ పాల్గోని మాటలాడుతు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పూర్తికాకున్న లబ్ధిదారులకు డ్రా పద్దతిలో కేటాయించినారు.కాని పూర్తి కాకపోవడంతో ఎన్నికలలో లబ్ది పోందడం కోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చేప్పినారని అన్నారు.ఇకనైన కాంగ్రేస్ ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పుర్తి చేసి లబ్దిదారులకు అందజేయగలరని కోరారు.ఈ కార్యక్రమములో వనం రాజు,బద్దెల ఎల్లయ్య,వల్దాస్ అంజయ్య,దండు గిరి,కల్లూరి నాగమణి తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి నిత్యం ప్రజా సేవలో 3వ వార్డు కౌన్సిలర్

## ప్రజల మన్ననలు పొందుతున్న హుజూర్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి



హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లాలో హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో ప్రతి నిత్యం ప్రజా సేవలో ముందు ఉంటూ అను నిత్యం మూడవ వార్డుకై శ్రమిస్తూ ఆ కాలనీలో సిసి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజీ, వాటర్ పైపుల లీకేజీలను అరికడుతూ ప్రత్యక్షంగా ఉండి పనులు చేపిస్తూ ఇలా ఆ వార్డులో ఉన్న సమస్యలను నివారింప జేస్తూ అనునిత్యం ప్రజల మన్ననలు పొందుతున్న హుజూర్‌నగర్ మున్సిపాలిటి 3వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి ఈ సందర్భంగా వారు సూర్యా దినపత్రికతో మాట్లాడుతూ 3వ ప్రజలు నన్ను ఆదరించి వారి అభిమానం తో నన్ను అత్యధిక మెజార్టీతో కౌన్సిలర్‌గా గెలిపించినందుకు వారికి నా జీవితాంతం రుణపడి ఉంటానని శనివారం మూడో వార్డులో పలు అభివృద్ధి పనులను చైతన్య తెలుగు మీడియం నుండి షాదీ ఖానా వరకు సీసీ నిర్మాణ పనులను అలాగే కాలనీలో ఎర్త్ వర్క్ పనులను పర్యవేక్షించిన మూడోవార్డ్ కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి.

# రాబోయే ఎన్నికల్లో బిజెపి మతోన్మాద విధానాలను ఓడించాలి




మోత్కూర్, మేజర్‌న్యూస్ః కార్పోరేటికరణ, మతోన్మాద విధానాలను అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని 2024 లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సి పి ఎం జిల్లా కార్యదర్శి యం.డి. జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం మోత్కూర్, అడ్డగూడూరు, ఆత్మకూర్(ఎం) మండలాల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సి పి ఎం కార్యాలయంలో జిల్లా కమిటి సభ్యులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశ సంపదలను అమ్ముతూ దేశభక్తి గురించి చెప్తుందని విమర్శించారు. దేశానికి లాభాలు తీసుకువస్తున్న రైల్వే లైన్లు, ఖనిజ సంపదను, ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేశారని అన్నారు. మరోవైపు మతోన్మాదం పెంచి పోషిస్తున్నారని, ప్రజల మధ్య అనైక్యతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శులు గుండు వెంకట నర్సు, వేముల భిక్షం, కూరపాటి రాములు, బుర్రు అనిల్, వి. శ్రీనివాసరావు, బుగ్గయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

మోత్కూర్, మేజర్‌న్యూస్ః తుంగతుర్తి నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్ రెడ్డి, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, పొన్నబోయిన రమేష్, గనగాని నర్సింహా, పురుగుల వెంకన్న, జంగ శ్రీను, కోమటి మత్స్యగిరి, రాంపాక నాగయ్య, కె. నర్సింహా, కె. పరమేష్, వెంకన్న, పాపాయ్య, రమేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు అన్నదానం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మాలదారుల నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా శనివారం అయ్యప్ప మాలదారులకు కడెం వెంకటేష్ - రేణుక దంపతులు మాలదారులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్ గౌడ్ ,తొర్పునూరి నర్సింహ గౌడ్ ,సవుడోజు మల్లేష్ చారి ,కళ్లెం నాగరాజు గౌడ్,చేవగొని మహేష్ గౌడ్,బత్తుల మల్లేష్ గౌడ్, చెరుకు రాము, వంగూరి శ్రీను,కొత్తోజు వెంకట్ చారి,పొల్దాస్ రాజేష్,చేవగొని గణేష్, తొర్పునూరి రవి గౌడ్, సన్నిదానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయములో నిత్య అన్నదాన కార్యక్రమములో భాగంగా శనివారం సన్నిధానం స్వాములు గుండెబోయిన అంజయ్య యాదవ్ గురుస్వామి, పెద్దిరెడ్డి గోపాల్ గురుస్వామి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్ గురు స్వామి, బొప్పర బోయిన సతీష్ యాదవ్ కన్య స్వామి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారులకు అన్న దానము నిర్వహించడము మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, మాజీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి, తూర్పాటి శంకర్ గురుస్వామి, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తాడూరి పరమేష్, ఉప్పు ఆంజనేయులు, సుక్క సుదర్శన్, డాక్టర్ సుమన్ కళ్యాణ్, పెద్ద గొని రమేష్ గౌడ్, అంతటి రాము, గుత్తికొండ సుధీర్, తొర్పునూరి నాగరాజు, పల్సాం రాజేష్, మాదాని సంపత్, జిట్ట కృష్ణ, బొడ్డు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొండమల్లేపల్లిలో అయ్యప్ప స్వామికి మహా అభిషేకం

## - ఆలయంలో ప్రత్యేక పూజలు - ఊరుమ్మడి పూజలు







కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీ సీతారామ చంద్ర మల్లేశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో అయ్యప్ప స్వామి మహా మండల పూజ కార్యక్రమాలు శనివారం అత్యంత వైభవంగా ప్రారంభోత్సవం జరిగాయి. అయ్యప్ప సేవా సమితి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఆలయంలో దీపారాధన, స్వామివారి పథకా ఆవిష్కరణ అనంతరం గణపతి హెూమం ఆలయ పూజారులు, గురుస్వాములు ఆధ్వర్యంలో జరిపారు. అనంతరం అయ్యప్ప స్వామికి అభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు, కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాలం ప్రతాప్ రెడ్డి గురు స్వామి, చిట్టెడి ప్రభాకర్ రెడ్డి గురు స్వామి, ఆలయ ప్రధాన కార్యదర్శి బాలరాజు గౌడ్, ఆలయ పూజారులు ఆలయ పూజారులు పాల గణపతిశర్మ, శివశర్మ, జయప్రకాశ్ శర్మ, శివప్రసాద్ శర్మ తదితరులు అయ్యప్ప దీక్ష స్వాములు ముదిగొండ లక్ష్మయ్య స్వామి, సాంభశివగౌడ్ స్వామి, ఊరే నరేష్ స్వామి, కట్టా వెంక, రెడ్డి స్వామి, లింగయ్య స్వామి, జనార్దన్ స్వామి, అంజి, విజయేందర్ రెడ్డి స్వామి, అశోక్ స్వామి, తదితర స్వాములు ఉన్నారు.

# భగవంతుని పేరు చెప్పి మోసాలకు పాల్పడుతున్న ఈవో నరేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న దేవాలయాలలో జరుగుతున్న చిత్ర విచిత్ర అవనీతిపైన మరియు దేవాదాయ శాఖకు సంబందించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు జిల్లా కాంగ్రేస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,పట్టణ యువజన కాంగ్రేస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్బంగా వారు మాటలాడుతు జిల్లా కేంద్రంలో ఉన్న దేవాదాయ శాఖ ఈవో నరేందర్‌రెడ్డి గత కోన్ని సంవత్సరాలుగా ఉద్యోగరీత్యా ఇక్కడే ఉంటు భువనగిరి పట్టణంలోని పలు దేవాలాయాలలో అనేక ఆక్రమాలకు పాల్పడుతున్నారని,అందుకు గంజ్ ప్రాంతంలో ఉన్న ధర్మశాలలోని సీతారామాంజనేయ స్వామి గుడి ఉన్నదని,గుడి లేకున్న ఉన్నదని ప్రభుత్వాన్ని మరియు ప్రజలను మోసం చేస్తు భువనగిరి పట్టణం కిసాన్ నగర్‌కు చెందిన గ్గు జగదీష్ శర్మ పంతులుకు ధర్మశాలలో నిత్యం దూపదీప నైవేద్యాలు చేయిస్తున్నట్టు ప్రభుత్వం నుండి నెలకు రూ॥28వేల జీతం ఇవ్వడం జరుగుతుందనిధర్మశాలలో నేటికి ఎలాంటి గుడి లేదని, ధర్మశాల గత యేండ్లుగా శిధిలావస్థలో ఉన్నదని పట్టణ ప్రజలందరికి తెలిసిన విషయమే.పాలక మండలి నేటికి గడువు తీరి 2 సంవత్సరాలు అవుతున్నదని, వారితోనే లావాదేవిలు నడిపిస్తున్నారని,అలాగుననే గాంధి నగర్‌లోని సంతోషమాత దేవాలయం పూజారికి రూ॥60వేల జీతం, అంజనేయ స్వామి గుడి పూజారికి రూ॥30వేల వేతనం తీసుకుంటున్నారని తెల్పారు. ఆదాయం లేకున్న ఎండొమేంట్ నుండి జీతాల పేరుతో వేతనాలను తీసుకుని,పూజారులకు నామ మాత్ర వేతనాలు ఇవ్వడం జరుగుతుందని తెల్పారు.వీరు చేస్తున్న అవనీతి ఆక్రమాలపై ఎండొమేంట్ అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిచో కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున్న అందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమములో యువజన కాంగ్రేస్ నాయకులు వడిచర్ల శరత్ యాదవ్,దాసరి మధు,నరేష్,శ్రీధర్,మల్లేష్ పాల్గోన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## పాస్టర్ వి.ఏసయ్య







కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నయా నగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో పాస్టర్ వి ఏసయ్య ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్త్రీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. చిన్నారుల నృత్యాలు అలరించాయి. క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు వంటె పాక జానకి ఏసయ్య, భాగ్యశ్రీ, మౌనిక, జ్యోతి, నాగేశ్వరరావు, సీత, నాగమణి పాల్గొన్నారు.

### కిట్స్ కళాశాలలో

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా





నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ముఖ్య వక్తగా కరుణ హాజరై క్రీస్తు సందేశాన్ని విద్యార్థినులకు వివరించారు. ప్రిన్సిపాల్ గాంధీ, పోతుగంటి నాగేశ్వరరావు, నాగార్జునరావు, అధ్యాపకులు నాగరాజు, నర్సింహారావు, లక్ష్మణ్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట సిపిఐ పార్టీ కార్యాలయంలో సమావేశం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పార్టీ సీపీఐ కార్యాలయంలో శనివారం పేరబోయిన బంగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో మధ్యలో అం డర్పాన్ బ్రిడ్జి నిర్మించుట చేత స్థానికంగా వ్యాపారులు పూర్తిగా కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారాల వృద్ధికి బ్రిడ్జిని తొలగించాలన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట దేవస్థానంలో రిటైర్డ్ అధికారులు వైటీడీఏ వైస్ చైర్మన్ జి. కిషన్రావు, తొమ్మిదేళ్లుగా ఇక్కడే విధులు నిర్వహిస్తున్న ఆలయ ఈవో ఎన్.గీతలను తక్షణమే తొలగించి ఐఏఎస్ అధికారిని నియమించాలన్నారు. గత ప్రభుత్వ హాయాంలో ఈ ఆలయ పునః నిర్మాణానికి కేటాయించిన నిధులపై సమగ్ర విచారణ చేపట్టి, గత కొంత కాలంగా వివిధ రూపాల్లో నిరసన తెలిపిన ఆటో కార్మికుల ప్రయోజనాల కోసం కొండపైకి ఆటోలను అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రూ.10లక్షల వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని పునరుద్ధరించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. నూతన పార్టీ మండల కార్యదర్శిగా కలెపల్లి మహేందర్ నియమించగా సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం క్రిష్ణ,



బండి జంగమ్మ, చెక్క వెంకటేశ్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, యాదగిరిగుట్ట కోఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, నాయకులు ఆరె పుష్ప, భాగ్యమ్మ, మునుకుంట్ల నర్సమ్మ, రాయిగిరి బాలకిషన్, ఆకులపాటి రాజు, గుండ్లపల్లి నరేష్, మహేష్, పార్టీ పట్టణ కార్యదర్శి గోపగాని రాజు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల కోసం ప్రజలు పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

## – గోదా శ్రీరాములు



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ ః రాబోయే రోజులలో మండలంలోని పేదలు తమ ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వంతో పోరాడుటకు సిద్ధగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. ఈ సందర్బంగా మండల పరిదిలోని హనుమాపురంలోని ప్రభుత్వ భూమి రాష్ట్ర ప్రభుత్వం హద్దులు ఏర్పాటు చేసి,రియల్ ఏస్టేట్ వ్యాపారులు మట్టిని తీసుకుపోకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అక్కడ పేదలకు ఇండ్ల స్దలాలను ఇవ్వాలని డిమాండ్ చేసారు.అదేవిదంగా సేదలు తమ ఇండ్ల స్దలాల కోసం పోరాటాలు చేసేందుకు సిద్దంగా ఉండాలని,తమ పార్టి సిపిఐ ఎప్పుడు ప్రజల కోసం పోరాడుతుందని తెల్పారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల ఆశోక్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య,గ్రామ నాయకులు నాగపురి యాదగిరి,ముదుగుల సుజాత,రంగమ్మ,నాయుడు,దుర్గాబావని,రంగ బాలకృష్ణ,రంగా అచ్చయ్య తదితరులు పాల్గోన్నారు.

# మౌన యుద్ధం మనిషి మిన్న

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః మనిషికన్నా మనిషి మాటకున్న విలువ మిన్న మనుషుల మధ్య మాటలకున్న విలువ మరీ మిన్న మనుషుల మధ్య మాట కరువైనపుడు శ్మశాన నిశ్శబ్దం రాజ్యమేలుతుందిపభ్రుత్వానికీ ప్రజలకూ మధ్య మాట కరువైనపుడు రాజ్యమే ఒక శ్మశానాన్ని తలపిస్తుంది– అవును! ఇప్పుడు కాశ్మీర్‌లో అదే జరుగుతోంది. ఉగ్రవాదానికి–కేంద్రానికి మధ్య అంటూ మొదలైన యుద్ధం ఇప్పుడు కేంద్ర పాలక పార్టీకి – కాశ్మీర్‌లోని ప్రజాస్వామ్య పార్టీలకూ మధ్య కేంద్రీకృాఎతమైంది. ఫలితంగా కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ముగ్గురూ చెరసాలలో మగ్గుతున్నారు. భారతదేశ చరిత్రలో కనీవినీ ఎరుగుని విపరీతమిది. తలచుకుంటేనే వొళ్లంతా జలదరించే అనూహ్యమైన అప్రజాస్వామిక పరిణామమిది. మరీ ముఖ్యంగా భారతదేశ జాతీయజెండా కాశ్మీర్‌లో సగర్వంగా ఎగిరేందుకు జీవితాంతం చావుకు ఎదురీది శ్రమించిన 81ఏండ్ల కురువృాఎద్ధుడు, మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లాను అరెస్టు చేయడం. ఫరూఖ్ అబ్దుల్లా విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పరమ దుర్మార్గమైనది. ఆర్టికల్ 370ని రద్దు చేసిన ఆగస్టు 5 నుంచే ఫరూఖ్‌ను గృాఎహనిర్బంధంలో ఉంచారు. ఆగస్టు 6న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రసంగిస్తూ ఫరూఖ్‌ను అరెస్టు చేయడం కానీ, నిర్బంధంలోకి తీసుకోవడం కానీ జరగలేదని నిస్సిగ్గుగా పచ్చి అబద్ధమాడారు. దీంతో తమిళనాడుకు చెందిన ఎండీఎంకే నేత వైగో ఫరూఖ్ ఎక్కడున్నారో చెప్పాలంటూ సుప్రీం కోర్టులో హెబియస్ కార్పస్ పిటీషన్ దాఖలు చేయడంతో ఆయనను అరెస్టు చేసినట్టు ప్రకటించారు.

సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే తరిగామితో సహా కాంగ్రెస్, నేషనల్ కాంగ్రెస్, పీవుల్స్‌డెమోక్రటిక్ ఫ్రంట్.. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములైన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలంతా ఇప్పుడు నిర్బంధంలో మగ్గుతున్నారు. ఇన్నాళ్ళూ కాశ్మీర్ ప్రజల గొంతుకగా ఉన్నవారు, వేర్పాటువాదుల నుంచి పొంచి ఉన్న ముప్పుకు బెదరకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వాళ్ళంతా జైళ్ళల్లో మగ్గుతున్నప్పుడు ఇక అక్కడ రాజకీయ ప్రక్రియకు తావెక్కడిది? దశాబ్దాలుగా రగులుతూ ఉన్న కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు వీలెక్కడిది? అంటే, కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ సమస్యను చర్చల ద్వారా పరిష్కరించేందుకు సిద్ధంగా లేదని మనకు అర్థమవుతున్న అంశం. మరి, రాజకీయ ప్రక్రియకు పూర్తిగా తలుపులు మూసేసిన కేంద్రం ఇప్పుడు అక్కడ ఏమి చేయబోతోంది? మాటలకు (చర్చలకు) మార్గం మూసేసిన తరువాత ఏమి జరుగుతుంది? మరింతగా నిర్బంధం పెరుగుతుంది. మరిన్ని వేలమందిని జైళ్ళల్లో కుక్కేస్తారు. కాశ్మీర్‌లో జైళ్ళు చాలకపోతే దేశంలోని జైళ్ళన్నిటికీ కాశ్మీరీయులను తరలిస్తారు. నిజానికి ఇప్పటికే ఆ తరలింపు మొదలయ్యింది. ఇంటికొక్కరు, ఆ ఇంటిని పోషించాల్సిన అవసరం, శక్తి ఉన్నవాళ్ళు ఇంటికి దూరమైన తరువాత ఆ కుటుంబం, కుటుంబానికి దూరమై జైలులో ఉన్న వ్యక్తి డీలా పడిపోతాడనీ, తీవ్ర నిరాశలో, నైరాశ్యంలో కూరుకుపోతారనీ, ఎంత ప్రతిఘటించినా వ్యర్థం, అత్యంత బలమైన రాజ్యంతో ఢకోని తాము అనుకున్నది సాధించడం అసాధ్యమన్న నిర్ణయానికి వచ్చి సర్కారుతో రాజీ పడతారనీ, ఉన్న దాంతో సర్దుకుపోవడం అలవర్చుకుని అణగిమణగి పడిఉంటారనీ.. కేంద్రంలోని కాషాయ ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కమాటలో చెప్పాలంటే కేంద్రంలోని బీజేపీ సర్కార్ కాశ్మీర్ ప్రజలపై మానసిక యుద్ధం చేస్తున్నదిప్పుడు. చుట్టూ నిశ్శబ్దాన్ని నింపి, నిశ్శబ్దంలో జనాన్ని నింపి, ఆ మాటలు లేని మౌన జీవితంతో జనం విసిగివేసారిపోయేలా చేసి లొంగదీసుకోవాలని చూస్తోంది.

కాశ్మీర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు పూర్తిగా సమర్థనీయమని సాక్షాత్తూ సుప్రీంకోర్టు ప్రకటించిన తరువాత ఇక ప్రజలకు ప్రత్యామ్నాయం ఎక్కడిది? తమకు జరుగుతున్న అన్యాయాన్ని, తమపై జరుగుతున్న దౌర్జన్యాన్ని జనం ఎక్కడికెళ్లి విన్నవించుకోవాలి? తమకు న్యాయం జరిగేలా చూడాలని ఎవరిని వేడుకోవాలి? అలా విన్నవించుకునే, వేడుకునే అవకాశం లేకుండా చేయడమే నరేంద్ర మోడీ సర్కారు ఎత్తుగడ. ప్రత్యామ్నాయం కోల్పోయిన జనం అనివార్యంగా తాము చెప్పినట్టు వింటారని, తమ కాళ్ల చెంత పడి ఉంటారనీ కమలనాథుల నమ్మకం.

నిజమే! లోపల రగులుతున్న అగ్నిపర్వతం కూడా బద్ధలయ్యే వరకూ పైకి ప్రశాంతంగానే కనిపిస్తుంది. అంతమాత్రాన అది బద్దలయ్యేవరకు తనలోపల ఉన్న గుణాన్ని కోల్పోయినట్టు కాదు. ప్రజలూ అంతే. జీవితం తమలో రగిలించిన తిరుగుబాటు తత్వాన్ని ఆశయం సిద్ధించేంత వరకూ అస్సలు కోల్పోరు. ప్రతికూల పరిస్థితుల ప్రభావంతో లోలోన అణచుకుంటారు. అదనుచూసి అగ్నిపర్వతమై బద్ధలవుతారు.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...
ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి.

# ఘనంగా సుబ్బరామయ్య వర్ధంతి





కోదాడ, మేజర్ న్యూస్ : మాజీ సర్పంచ్ చిట్టాబత్తిని సుబ్బరామయ్య 14వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో ఉన్న ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిట్టాబత్తిని వ్రప్రసాద్, నర్సింహారావు, శివరామయ్య, పాండురంగారావు, వంగవేటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి, ముత్తినేని సైదేశ్వరరావు, తొండపు సతీష్, గుళ్లపల్లి సురేష్, బషీర్, సురేష్, జానకిరామయ్య, చింతలపాటి శ్రీనివాసరావు, పాలూరి సత్యనారాయణ, బత్తిని హనుమంతరావు, దండా వీరభద్రం, రాయపూడి వెంకటనారాయణ, మందలపు శేషు, బాణాల కోటిరెడ్డి, నెల్లూరి సునీల్ కుమార్, శ్రీనివాసరావు, ఖాజా, బాగ్దాద్, అనిల్, జగన్ పాల్గొన్నారు.

# విద్యార్థులు కనీస సామర్థ్యాలను కలిగి ఉండేలా చూడాలి

## ఎంపీడీవో ఇందిరా



నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యార్థులు కనీస సామర్థ్యాలను కలిగి ఉండేలా ఉపాధ్యాయులు చూడాలని మండల అభివృద్ధి అధికారిని ఇందిరా అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్ళసింగారం ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి హాజరై మాట్లాడారు. తరగతుల వారీగా కనీస సామర్థ్యాలు ఎలా నేర్చుకుంటున్నారనే విషయాలను పరిశీలించి చూశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలోనే పాఠ్యాంశాలను చదివించి తల్లిదండ్రులను ఆనందపరిచారు. ఈ సమావేశంలో నూతనకల్ కాంప్లెక్స్ సిఆర్‌పి వీరస్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగల యాదగిరి, ఉపాధ్యాయులు సైదులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులకత్రం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు. ఎందుకంటే ఏరికోరి శక్తికాంతదాస్‌ను ఆర్‌బీఐ గవర్నర్‌గా ప్రధాని మోడీ తెచ్చిపెట్టుకున్నారు. ఇప్పుడు ఆయన కూడా చేతులెత్తేయడం గమనార్హం. సంక్షోభాన్ని గట్టెక్కిస్తారని ఆశించిన బీజేపీ నేతలకు ఆర్‌బీఐ గవర్నర్ వ్యాఖ్యలు రుచించకపోయి ఉండొచ్చు. ఎంతోకొంత పడిపోతుందని అంచనా వేశాం తప్ప ఇంత తక్కువగా ఉంటుందని అనుకోలేదని వృాఎద్ధిరేటును చూసి ఆయన ఆశ్చర్యపోవడంలో వింతేమీ లేదు. కేంద్రంలోని కార్పొరేట్ వింగ్‌లో ఆర్థిక సెక్రటరీగా గుర్తింపు తెచ్చుకున్న శక్తికాంతదాస్‌కు ఆర్థిక పరిస్థితి గురించి ముందుగానే అంచనా లేదనుకోవడం అమాయకత్వమే అవుతుంది. ఆయన మోడీకి నమ్మినబంటు. ప్రస్తుత పరిస్థితుల్లో మందగమనాన్ని అంచనా వేసి చెప్పడం కష్టమేనని చెప్పిన గవర్నర్.. రెండో త్రైమాసికంలో వృాఎద్ధి మరింత కుంగిపోయే అవకాశం ఉందని చెప్పకనే చెప్పారు. అయితే, ఉద్దీపన చర్యలతో దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి వేగంగా పుంజుకుంటుందన్న ఆశ ఆయనకు ఏ కోశానా లేదు. పొమ్మనలేక పొగపెట్టినట్టుగా రఘురామ్‌రాజన్‌ను, ఉర్జిత్‌పటేల్‌ను తప్పుకునేలా చేసిన మోడీ సర్కార్ శక్తికాంతదాస్‌ను అలా సాగనంపుతారని అనుకోలేం.

కార్పొరేట్ అనుకూల నిర్ణయాలే ప్రస్తుత ఈ పరిస్థితికి కారణం. నోట్లరద్దు, జీఎస్టీలు ఆర్థికరంగాన్ని మరింత ఆందోళనలోకి నెట్టేసాయి. ఈ విధానాలు చిన్న వ్యాపారులు, అసంఘటిత రంగాలను కుప్పకూల్చాయి.. కనీస వేతన చట్టం అమలుగాక పోవడం, ఉపాధి తగ్గడం, ఉద్యోగాలు పోవడం జరుగుతున్నాయి. కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రుణాలివ్వడం వల్ల బ్యాంకులు దివాళా తీశాయి. ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్, ఎయిర్ ఇండియాలను అమ్మకానికి పెట్టింది. అందులో భాగంగానే భారత్ పెట్రోలియం సంస్థను అమ్మేయడానికి రేటు కూడా ఖరారు చేసింది. ఆఖరుకు రక్షణ సంస్థలనూ ప్రయివేటీకరించేందుకు సిద్ధమైంది. బొగ్గులోనూ విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలికింది. ప్రస్తుత సంక్షోభానికీ, ప్రజల మధ్య అసమానతలు పెరగడానికీ ప్రధాన కారణం ప్రభుత్వరంగాన్ని విస్మరించి ప్రయివేటు పెట్టుబడులకు అనుమతించడమేనన్నది అనుభవం చెవుతున్న సత్యం.

వృాఎద్ధి రేటు ఐదుశాతంగా పడిపోయిందని కేంద్రప్రభుత్వం గతనెలలోనే ప్రకటించింది. అయితే, మందగమన పరిస్థితులు పోయి ఆర్థిక వ్యవస్థ ఎప్పుడు కోలుకుంటుందన్న దానికి శక్తికాంతదాస్ వద్ద స్పష్టమైన సమాధానం లేదు. సర్కారు సరైన చర్యలు తీసుకుంటే పరిస్థితులు చక్కబడొచ్చంటున్న ఆర్‌బీఐ గవర్నర్ ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలు మంచివేనని చెప్పేందుకు వెనుకాడుతున్నారు. రిజర్వు బ్యాంకు నుంచి అందుకున్న లక్షన్నరకోట్లకు పైగా సొమ్ములో బ్యాంకులకు రూ.70వేలకోట్లను కేంద్రం కేటాయించింది. నిరర్థక ఆస్తుల ఊబిలోకి జారిపోయిన బ్యాంకులను బయటకు లాగే పేరిట విడతలవారీగా వేలకోట్లు కుమ్మరిస్తున్నది. బ్యాంకుల వద్ద డబ్బు లేకపోవడానికి కారణం పారిశ్రామికవేత్తల్లో కొందరు తీసుకున్న డబ్బును చెల్లించకుండా ఎగ్గొట్టడమే. బ్యాంకులను మోసగించిన వారిపై ఎలాంటి చర్యలూ లేవు. వారి నుంచి వసూళ్లు చేస్తున్నదీ లేదు. మందగమనానికి ప్రజల్లో కొనుగోలుశక్తి లేకపోవడమే ప్రధాన కారణం. విదేశీపెట్టుబడుల కోసం ద్వారాలు తెరవడం, పారిశ్రామికవేత్తలకు ఉద్దీపనలు, రాయితీలు, వడ్డీరేట్లు తగ్గించడం వంటి నిర్ణయాలు తీసుకున్నా ఇవేమీ దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను ఆదుకోలేవన్నది ఆర్థికనిపుణుల విశ్లేషణ.

యాజమాన్యాలను ఆదుకునేందుకు కేంద్రం పెద్దలు హడావుడి పడ్డారే గాని, ఉద్యోగాలు కోల్పోయిన వారికి, నిరుద్యోగులకు సహాయంగా చిటికెన వేలు కదల్చలేదు. ఈ ఉద్దీపన కుబేరులకు తప్ప సామాన్యులకు ఒరగబెట్టిందేమీ లేదు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం వ్యవహరించిన విధానాల వల్లనే అసమానతలు పెరిగాయన్నది వాస్తవం. ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు, ప్రభుత్వ పెట్టుబడులను ప్రోత్సహించడమే పరిష్కారమార్గమని అమర్త్యసేన్, ప్రభాత్‌పట్నాయక్ లాంటి ఆర్థిక వేత్తలతో పాటు వామపక్షాలూ చెబుతున్నాయి. పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం మేధావుల విజ్ఞప్తులను చెవికెక్కించుకుంటున్నదెక్కడీ.

# మహా మంచిమాట

కోదాడ, మేజర్‌న్యూస్ ః కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. "కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ–ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు" అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘఢ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ "ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని" కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృాఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంసృాఎతిక ముఖచిత్రాన్ని హృాఎద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందదు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంసృాఎతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని "ప్రతిజ్ఞ" చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. "ఒకే దేశం.. ఒకే భాష" అంటూ బీజేపీ అధ్యక్షుడు, హోం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృాఎష్టిస్తున్నది.

"హిందీ దివస్" సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంసృాఎతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని "భారత యూనియన్"గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు "ఒకే దేశం ఒకే భాష" అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృాఎభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంసృాఎతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృాఎషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృాఎభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!?

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు



నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచ్ చూడి లింగారెడ్డి, నాయకులు పన్నాల సైదిరెడ్డి, బత్తుల విద్యాసాగర్, మన్యం రమేష్, బద్దం ప్రశాంత్ రెడ్డి, బత్తుల విజయ్ కుమార్, ముగుళ్ల వెంకన్న, వీరు యాదవ్, పూజల సైదులు, పాండు తదితరులు పాల్గొన్నారు.

***శాలిగౌరారం :*** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ పుట్టినరోజు వేడుకలు



మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కెక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ , రాములు, మామిడి పర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్



పార్టీ నాయకుల ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలోనీ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, పులుసు వెంకటనారాయణ గౌడ్, లకావత్ యాకు నాయక్, గోపగాని శ్రీనివాస్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల రాజారాం, తోటకూరి వెంకటేష్, గుండ్ల రాజు, ఏపూరి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవేణుగోపాల, సీతారామచంద్రస్వామి దేవాలయంలో

# ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

★ హుజూర్‌నగర్ పట్టణంలో అతి పురాతనమైన దేవాలయం...

★ నేటి నుంచి మార్గశిర ధనుర్మాస ఉత్సవాలు...





హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ : "మసానాం మార్గశీర్షానాం" అనే శ్రీకృష్ణ భగవానుని గీతా ప్రవచనం ప్రకారం మార్గశిర ప్రారంభమై పుష్య మాసంలో ముగిసే సమయాన్ని పవిత్రమైన మార్గశిర మాసంగా ధనుర్మాసంగా నిర్ణయించి, కలియుగ ప్రారంభంలోనే భూలక్ష్మి అంశతో తులసి వనంలో జనియించిన శ్రీ ఆండాళ్ అమ్మ వారు శ్రీ వ్రతమనే ధనుర్మాస వ్రతాన్ని ఆచరించి తిరాప్పావై అనే ద్రవిడ ప్రబంధాన్ని రచియించి శ్రీ రంగనాథ స్వామి వారికి అర్పించి, భక్తి మార్గం ద్వారా ఆ స్వామి వారిని వివాహమాడి మన భక్తులకు ఆదర్శ వంతమై ఆనాటి నుండి శ్రీ వైష్ణవ దేవాలయాల్లో ఈ మార్గశిర మాసంలో ధనుర్మాసోత్సవాలు హుజూర్‌నగర్ పట్టణంలో అతి పురాతన మైన దేవాలయంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణీ సత్య భామ, సమేత శ్రీ వేణు గోపాల, శ్రీ సీతారామచంద్ర స్వామి, స్థానాచార్యులు ముడుంబీ శ్రీనివాసా చార్యులు, రామకృష్ణమా చార్యులు, అర్చకులు నరగిరినాధుని న రసింహ చార్యులు, భాస్కరా చార్యులు, రంగ భట్టరా చార్యులు, మురళీకృష్ణమా చార్యుల ఆధ్వర్యంలో ధనుర్మాసంలో జరిగే విశేషమైన ఉత్సవాలు ఈ నెల 17 న ఆదివారం ఉదయం 5-00 లకు గోపూజాతో ధనుర్మాసం ప్రారంభం, విష్వక్సేన పూజ, దీక్షాదారణ, భక్తుల గోత్రనామాలతో స్వామి వారికి అర్చన, ఉదయం 6-30 అకు తిరుప్పావై సేవాకాలం ప్రారంభం నివేదన, మంగళా శాసనము, శాత్తుముర్రై, మొదటి పాశర విన్నపం, తీర్థ ప్రసాద వినియోగం, ది.23-12-2023న శనివారం వైకుంఠ ఏకాదశి రోజున ఉ 5-00 గంటలకు ఉత్తర ద్వార దర్శనం, గ్రామసేవ, సాయంత్రం 7-00 గంటలకుగరుడవాహన సేవ, ది. 30-12-2023న శనివారం రాత్రి 7-00 గంటలకు గజవాహన సేవ, ది.06-01-2024 శనివారం లక్ష కుంకుమార్చన భాగవత భక్త మహిళామండలి వారిచే నిర్వహిస్తారని, రాత్రి 7-00 గంటలకు హనుమంత వాహన సేవ, ది.09--1-2024న మంగళవారం శోభాయాత్ర 9 వాహనాలపై స్వామివార్లు పుర వీధుల దర్శనం రాత్రికి తొండరడి ఫ్పాళ్వార్ తిరునక్షత్రం, ది.12-01-2024 శుక్రవారం ఉ. 5-00 గంటలకు కూడార్పై ఉత్సవం, 108 గంగాళాలతో పాయసం నివేదన, ది.13--1-2024న శనివారం రాత్రి 7-00 గంటలకు శేష వాహన సేవ, ది. 14-01-2024న ఆదివారం భోగి పండుగ చివరి 2 పాశురాల విన్నపం ఉద యం 10-00 గంటలకు శ్రీ గోదా రంగనాధ స్వామి వార్ల కల్యాణ ఉత్సవం, ది. 15-01-2024న సోమవారం మకర సంక్రాంతి పండుగ అమ్మవారి పల్లకిపై గ్రామోత్సవం, ది. 16-01-2024న మంగళవారం సాయంత్రం 5-00 గంటలకు అమ్మవారికి అభిషేక మంజలి ఉత్సవం కనుమ పండుగ రాత్రి 7-00 గంటలకు అద్దాల మండ పంలో పవళింపు సేవతో కార్యక్రమం ముగుస్తుందని దేవస్థాన కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి విలేకరులకు తెలిపారు.

# దళితున్ని సభాపతిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞత అభినందనలు



## రాష్ట్ర నాయకుడు నామ లింగయ్య

హాలియా, మేజర్‌న్యూస్ : జాతీయ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి నామలింగయ్య ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధన కోసం. దళితులు ఉద్యమంలో ముందుండి పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం మనకందరికీ తెలిసిన విషయమే. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత. దళిత సామాజిక వర్గానికి ఏ పదవులలో ఆశించిన స్థాయిలో సామాజిక న్యాయం జరగలేదు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిదిగా ఒక ఎంపీటీసీ స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగిన. దళిత జాతి ముద్దుబిడ్డ మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్ నీ శాసనసభ సభాపతి స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడాన్ని ఆశిస్తూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి జాతీయ మాల మహానాడు తరపున కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు.

# అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి నోట బీర్ల ఐలయ్య మాట



యాదగిరిగుట్ట, మేజ ర్‌న్యూస్ : బలహీన వర్గాల నుండీ ఆలే రు శాసన సభ్యుడు బీర్ల ఐలయ్య అసెంబ్లీలో అడుగు పెట్టాడని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమా వేశంలో మాట్లాడా రు. శనివారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం పై అభిప్రాయలను సభ్యులు తెలుపగ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం చేసిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆలేరు శాసన సభ్యుడు బీర్ల ఐలయ్య బడుగు బలహీన వర్గాల నుండి అసెంబ్లీ లో ఎమ్మెల్యేగా అడుగు పెట్టాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబోధించారు. దీంతో బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కావడంతో ప్రజలందరూ, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేసారు.

# లా సెక్రటరీని కలసిన భువనగిరి భార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : డాక్టర్ బిఆర్ అంబెద్కర్ తెలంగాణ సచివాలయంలో లా సెక్రటరీ రేండ్ల తిరుపతిని భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య కలసి భువనగిరి జిల్లా కోర్టులో వసతులు మరియు నూతన కోర్టు భవన నిర్మాణం కోసం బడ్జేట్‌లో నిధులు కేటాయించాలని కోరుతు వినతి పత్రం ఇచ్చిరు.ఈ సందర్భంగా వారు వెంటనే స్పందించి అన్ని సౌకర్యాలు అందే విధంగా చూస్తానని,న్యాయ శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి దృష్టికి కూడ తీసుకుపోతానని హామీ ఇచ్చిరని తెల్పారు.ఈ కార్యక్రమములో సభ్యులు భైరపాక జయకర్,వీరదాసు వెంకటరత్నం,సుభాష్ తదితరులు పాల్గోన్నారు.

